# శెనార్తి మీడియా

మన యాసే.. మన బలం

తెలుగు దినపత్రిక | సంపుటి :02 | సంచిక : 247 | శనివారం 23 ఆగస్టు 2025 | పేజీలు: 08 | వెల రూ.5

PUBLISHED FROM : KARIMNAGAR : CIRCULATED TO : ADILABAD, WARANGAL, NIZAMABAD, HYDERABAD,KHAMAM, NALGONDA, MAHBUBNAGAR,MEDAK, RANGAREDDY



## రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి

శెనార్తి మీడియా

ఆహ్వానం పలుకుతుంది

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో రిపోర్టర్లుగా పని చేసేందుకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లలలో సంప్రదించగలరు.

PRESS

97051 46268 77805 51339

98491 98098




# అవినీతి వ్యతిరేక పోరాటంఆగదు

## దీనిపై చట్టం తీసుకుని వస్తే వ్యతిరేకిస్తే ఎలా

## బిహార్ పర్యటనలో ప్రధాని మోడీ వెల్లడి

**పాట్నా,ఆగస్ట్22 :**

అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదని, దీనిని సమర్థించే నేతలకు ప్రజలే బుద్ది చెబుతారని ప్రధాని మోడీ అన్నారు. 50 గంటలు జైలు శిక్ష అనుభవిస్తే ఒక ప్రభుత్వ ఉద్యోగి తన ఉద్యోగాన్ని కోల్పోతున్నప్పుడు.. జైలు శిక్ష అనుభవించిన ఒక ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి తమ స్థానం నుంచి దిగిపోకుండా ఎలా ఉంటారని మోదీ ప్రశ్నించారు. తప్పు చేస్తే సీఎం, ప్రధానినైనా తొలగించే బిల్లును విపక్షాలు వ్యతిరేకిస్తుండటంపై ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్జేడీ, కాంగ్రెస్ నేతలు ఉంటే జైల్లో.. లేకపోతే బెయిల్‌పై ఉన్నారని ఎద్దేవా చేశారు. అందుకే అవినీతికి వ్యతిరేకంగా పోరాడానికి ప్రవేశపెడుతున్న బిల్లును వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. బిహార్‌లోని గయాజీలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. కొంతకాలం క్రితం కొందరు నేతలు జైళ్ల నుంచి ఫైళ్లపై సంతకాలు చేయడం, ప్రభుత్వ ఆదేశాలు ఇవ్వడం మనం చూశాం. అవినీతికి పాల్పడే నేతలే పరిపాలన చేస్తే.. ఇక దేశంలో అవినీతిని ఎలా తొలగించగలుగుతాం అని మోదీ ప్రశ్నించారు. ఇకపై క్రిమినల్ నేతలకు అటువంటి అవకాశం ఇవ్వబోమని అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువస్తున్న చట్టానికి ఎవరూ అతీతులు కారని.. ప్రధాని కూడా దీని పరిధిలోకి వస్తారని పేర్కొన్నారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపారు. తీవ్ర నేరారోపణకు గురై అరెస్టయినప్పుడు కేంద్ర మంత్రిని, రాష్ట్ర లేదా కేంద్రపాలిత ప్రాంత ముఖ్యమంత్రిని, రాష్ట్ర మంత్రిని పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు అనుమతిస్తుంది. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు.

# హైకోర్టులో కేసీఆర్, హరీశ్‌లకు చుక్కెదురు

**పీసీ ఘోష్ కమిషన్‌పై స్టేకు నిరాకరణ**

**అసెంబ్లీలో చర్చించాకే ముందుకు వెళతాం**

**హైకోర్టుకు వివరించి ప్రభుత్వం**

**విచారణ నాలుగు వారాలకు వాయిదా**



**హైదరాబాద్,ఆగస్ట్22 :**

మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావుకు హైకోర్టులో చుక్కెదురైంది. కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది. విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. పూర్తిస్థాయి కౌంటర్‌ను దాఖలు చేయాలని అడ్వకేట్ జనరల్‌ను హైకోర్టు ఆదేశించింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టు అసెంబ్లీలో చర్చించిన తరువాతే తదుపరి చర్యలు ఉంటాయని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. ప్రస్తుతం కేసీఆర్, హరీష్‌రావు ఎమ్మెల్యేలు కాబట్టి.. అసెంబ్లీలో చర్చించాకే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది. ప్రభుత్వంపై కూడా హైకోర్టు సీరియస్ అయింది. ముందస్తుగా మీడియా సమావేశం నిర్వహించి.. 60 పేజీల రిపోర్ట్ బయట పెట్టడాన్ని హైకోర్టు తప్పుబట్టింది. అన్ని పబ్లిక్ డొమైన్ నుంచి వెంటనే రిపోర్ట్ తొలగించాలని ఆదేశించింది. కమిషన్ 8ఇ, 8ఈ నోటీసులు ఇవ్వకుండా.. పిటీషనర్లపై ఆరోపణలు

మిగతా 2వ పేజీలో..

# కేజ్రీవాల్ జైలులో ఉంటూ ప్రభుత్వాన్ని నడిపారు

**రేపు ఎవరైనా ఇలాగే చేస్తే ఎలా ?**

**అందుకే అవినీతి కేసుల్లో సమస్య రాకుండా చట్టం**

**విపక్షాల అభ్యర్థి సుదర్శన్ రెడ్డి వామపక్షవాది**

**కేరళల పర్యటనలో హోంమంత్రి అమిత్ షా**



**తిరువనంతపురం,ఆగస్ట్22 :**

తప్పు చేస్తే నేతలను పదవుల నుంచి తొలగించే బిల్లును తీసుకు రావడాన్ని హోంమంత్రి అమిత్ షా సమర్థించారు. అవినీతి తదితర ఆరోపణల్లో జైలుకు వెళ్లినా పదవులు పట్టుకుని వేళ్లాడడం వల్లనే ఈ బిల్లు ఆవశ్యకత ఏర్పడిరదని అన్నారు. కేరళలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో అమిత్‌షా దీనిపై మాట్లాడారు. భారత్ స్వాతంత్య్ర పొందిన ఈ 75 ఏళ్లలో ఇలాంటి బిల్లు ఎప్పుడూ రాలేదన్నారు. ఈ చట్టం ఎంత అవసరమో తెలుపుతూ.. దిల్లీ మాజీ సీఎం కేజీవ్రాల్ ప్రస్తావన తీసుకొచ్చారు. కేజీవ్రాల్ సీఎంగా జైలులో ఉంటూనే ప్రభుత్వాన్ని నడిపారని చెప్పారు. జైలులో ఉండి ప్రభుత్వాన్ని నడిపే సీఎం

మిగతా 2వ పేజీలో..



## పార్లమెంటువద్ద భద్రతావైఫల్యం

భద్రతా సిబ్బంది కళ్లుగప్పి గోడదూకిన ఆగంతకుడు

2

## ఓట్ల తొలగింపులో రాజకీయ పార్టీల తీరుపై విస్మయం

ఓటు సవరణకు గడువు పెంచాలని ఈసీకి ఆదేశం



3

## సహస్ర హంతకుడు పక్కింటి బాలుడు

దొంగతనానికి వచ్చి హత్య చేసినట్లు గుర్తింపు

అదుపులోకి బాలుడి.. విచారణ

3

# కేసీఆర్ పాలనలో యూరియా కొరత లేదు



**ముందస్తు ప్రణాళికతో గ్రామాల్లోకి సరఫరా**

**అసమర్థ పాలనతో ఇప్పుడు అనేక సమస్యలు**

**ప్రజలకు కూడా కేసీఆర్ పాలనంటే తెలిసింది**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

3



బీజేపీ అధ్యక్షుడు రామ్

## అరెస్ట్ దుర్మార్గం

బీజేపీ అంటే ఎందుకంత భయం

ప్రభుత్వంపై బండి విమర్శ

2

# 25న తెలంగాణ కేబినేట్ భేటీ



**బీసీ రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలపై చర్చ**

**కాళేశ్వరం నివేదికపైనా చర్చించే అవకాశం**

3

## సీఎస్ఆర్ నిధులతో మండలానికో అంబులెన్స్

తెలంగాణలో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో ముందంజ : డిప్యూటీ సీఎం భట్టి

2



## వీధికుక్కల బెడదపై సుప్రీం కీలక ఆదేశాలు

బహిరంగ ప్రదేశాల్లో ఆహారం నిషేధం

నిర్దేశిత స్థలాల్లోనే ఆహార ఏర్పాట్లు

3

## యూరియా కొరత పేరిట చెప్పుల రాజకీయం

మెదక్ ఎంపీ

రఘునందన్ రావు వెల్లడి

2



## లైసెన్స్‌డు కేబుల్స్ తప్ప అన్నీ తొలగించండి

పుట్టినరోజు నాడే బాలుడు తండ్రికి కొరివి పెట్టాడు

ఈ ఘటన నన్ను ఎంతో కలచి వేసింది

కేబుల్ వైర్ల తొలగింపు విచారణలో జస్టిస్ బీమపాక



## గోదావరికి తగ్గిన వరద ఉధృతి

భద్రాచలం వద్ద నెమ్మదించిన గోదావరి

కృష్ణానదికి కొనసాగుతున్న ప్రవాహం

3

# పార్లమెంటు వద్ద భద్రతా వైఫల్యం



**భద్రతా సిబ్బంది కళ్లుగప్పి గోడదూకిన ఆగంతకుడు**
**వెంటనే అప్రమత్తం అయి పట్టుకున్న సిబ్బంది**
**న్యూఢిల్లీ, ఆగస్ట్22 :**

పార్లమెంట్‌లోని భద్రతా సిబ్బంది వైఫల్యం మరోసారి బహిర్గతమైంది.ఓ ఆగంతకుడు గోడ దూకి పార్లమెంట్ భవనంలోకి చొరబడ్డాడు. భద్రతా సిబ్బంది వెంటనే అప్రమత్తమై.. అతడిని అదుపులోకి తీసుకుంది. శుక్రవారం ఉదయం ఒక వ్యక్తి రైలు భవనం వైపున్న చెట్టు ఎక్కి.. కొత్త పార్లమెంట్ భవనంలోని గరుడ గేట్ వద్ద కిందకి దూకి పార్లమెంట్ భవనంలోకి ప్రవేశించాడు. ఈ విషయాన్ని అక్కడే ఉన్న భద్రతా సిబ్బంది చూసి.. అతడిని వెంటనే అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని పార్లమెంట్ భద్రతా సిబ్బంది కార్యాలయానికి తరలించి.. విచారిస్తున్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిసిన ఒక రోజు తర్వాత ఈ సంఘటన చోటు చేసుకోవడం గమనార్హం. ఈ సమావేశాలు ఆగస్టు 21వ తేదీన ముగిసిన సంగతి తెలిసిందే. గత ఏడాది సైతం ఈ తరహా ఘటన చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. 20 ఏళ్ల వయస్సు ఉన్న వ్యక్తి పార్లమెంట్ గోడ దూకి అనెక్స్ భవనం ఆవరణలోకి ప్రవేశించాడు. షార్ట్స్, టీ షర్ట్ ధరించిన ఆ యువకుడిని సీఐఎస్‌ఎఫ్ సిబ్బంది పట్టుకున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే. అతడు ఉత్తరప్రదేశ్‌కు చెందిన మనీష్‌గా గుర్తించారు. అతడి వద్ద ఎటువంటి ఆయుధాలు లభ్యం కాలేదు. అయితే అతడి మానసిక పరిస్థితి సరిగ్గా లేదని పోలీసులు తెలిపారు. ఇక రెండేళ్ల క్రితం పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరుగుతున్న వేళ.. లోక్‌సభలో పబ్లిక్ గ్యాలరీలో కూర్చొన్న ఇద్దరు యువకులు ఆ తర్వాత సభలో దూకి సభ్యులను భయభ్రాంతులకు గురి చేశారు. లోక్‌సభలోని పబ్లిక్ గ్యాలరీ వద్ద కూర్చొన్న ఇద్దరు యువకులు సభలోకి దూకి గందరగోళం సృష్టించారు. రంగుల పొగను వదిలి అందరినీ భయభ్రాంతులకు గురిచేశారు. అదే సమయంలో పార్లమెంట్ వెలుపల కూడా ఇద్దరు వ్యక్తులు ఇదేరకమైన నిరసనను చేపట్టారు. ఈ ఘటన తర్వాత పార్లమెంట్‌లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఈ ఘటన పార్లమెంట్‌లోని భద్రతా వైఫల్యాన్ని బయట పెట్టింది. అనంతరం పార్లమెంట్ భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. 2001, డిసెంబర్ 13వ తేదీ పార్లమెంట్‌పై ఉగ్రవాదులు దాడికి యత్నించారు. ఈ అంశంపై చర్చ జరుగుతున్న రోజే.. ఈ ఆగంతకులు సభలోకి ప్రవేశించి గందరగోళం సృష్టించడం గమనార్హం. గతేడాది ఆగస్టులో కూడా ఈతరహా ఉల్లంఘన చోటు చేసుకుంది. ఓ యువకుడు పార్లమెంట్ గోడ దూకి లోపలికి చొరబడేందుకు యత్నించాడు. నిందితుడిని ఉత్తరప్రదేశ్‌కు చెందిన మనీశ్‌గా పోలీసులు గుర్తించారు. అప్పుడు నిందితుడి వద్ద ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదు. అతడి మానసిక పరిస్థితి సరిగా లేదని అప్పట్లో పోలీసులు వెల్లడిరచారు.



# హైకోర్టులో కేసీఆర్, హరీశ్‌లకు చుక్కెదురు

**మొదటి పేజీ తరువాయి**

చేయడం చట్టవిరుద్ధమని అభిప్రాయ పడిరది. మూడు వారాల్లో వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఇక రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే రేవంత్ ప్రభుత్వం కమిషన్ వేసిందని కేసీఆర్, హరీష్‌రావు హైకోర్టును ఆశ్రయించారు. కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని పిటిషన్ దాఖలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో చోటు చేసుకున్న అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను కొట్టివేయాలంటూ దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ కొనసాగింది. అందులో భాగంగా శుక్రవారం కేసీఆర్, హరీష్‌రావు పిటిషన్లపై వాదనలు ముగిశాయి. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లను ఆదేశించింది. దీనిపై మధ్యంతర ఉత్తర్వులు అవసరం లేదన్న హైకోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక.. పబ్లిక్ డొమైన్‌లో పెట్టి ఉంటే.. దానిని వెంటనే తొలగించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. అయితే పిటిషనర్లు కోరిన విధంగా స్టే మాత్రం ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుకు హైకోర్టులో నిరాశ ఎదురైనట్లు అయింది. పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై ప్రభుత్వ నిర్ణయాన్ని కోర్టుకు అడ్వకేట్ జనరల్ శుక్రవారం తెలియజేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై అందిన నివేదికను అసెంబ్లీలో ప్రవేశ పెడతామని కోర్టుకు స్పష్టం చేశారు. అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. అంటే.. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించిన అనంతరం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని కోర్టుకు ఏజీ వివరించారు. అంతలో హరీష్ రావు తరఫు న్యాయవాది సుందరం తన వాదనలు వినిపిస్తూ.. మొత్తం కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని కోరారు. ఈ నివేదికను అడ్డం పెట్టుకుని తమ పిటిషనర్లపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని ఆయన కోర్టుకు విన్నవించారు. ఈ నేపథ్యంలో తమ వారిపై ఎలాంటి చర్యలు తీసుకో వద్దని కోరుతున్నామని కోర్టు దృష్టికి న్యాయవాది సుందరం తీసుకు వెళ్లారు. అంతేకాకుండా.. జస్టిస్ పీసీ ఘోష్ నివేదికను అసెంబ్లీలో కంటే.. ముందే మీడియాకు ఇచ్చి.. తమ పిటిషనర్ల పరువుకు భంగం కలిగించారని కోర్టుకు న్యాయవాది సుందరం తెలిపారు. ఆ క్రమంలో ఈ నివేదిక అసెంబ్లీలో ప్రవేశపెట్టడానికి ఆరు నెలలు సమయం ఉంటుందని కోర్టుకు ఏజీ వివరించారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది రోజుల ముందు పగుళ్లు ఏర్పాడ్డాయి. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. దాదాపు 13 నెలల పాటు వందలాది మందిని విచారించింది. అలాగే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, ఈటల రాజేందర్‌లను సైతం విచారించి.. కమిషన్ నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి కర్మ, కర్త, క్రియా అంతా కేసీఆర్ అంటూ ఈ విచారణలో తేటతెల్లమైంది. ఈ నేపథ్యంలో ఈ కమిషన్ నివేదికను రద్దు చేయాలంటూ బీఆర్ఎస్ అగ్రనేతలు కేసీఆర్, హరీష్ రావులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు.

# కేజ్రీవాల్ జైలులో ఉంటూ ప్రభుత్వాన్ని నడిపారు

**మొదటి పేజీ తరువాయి**

దేశానికి అవసరమా? నైతికత ఎక్కడుంది? కేజీవ్రాల్ లిక్కర్ పాలసీ కుంభకోణం లో జైలుకు వెళ్లి అక్కడ నుంచి ప్రభుత్వాన్ని నడిపారు. ఇలాంటి పరిస్థితుల్లో రాజ్యాంగ సవరణ చేయాల్సిన అవసరం ఉందా.. లేదా? గతంలో ఢిల్లీని భాజపా ప్రభుత్వం పాలించింది. కానీ, ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ రాలేదు. కేజీవ్రాల్ అరెస్టయిన వెంటనే సీఎం పదవికి రాజీనామా చేసి ఉంటే.. ఇప్పుడు ఈ బిల్లు ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉండేది కాదు. ఇలాంటి నిబంధనను రాజ్యాంగం రూపొందించినప్పుడే ఎందుకు
పెట్టలేదని ప్రశ్నిస్తున్నారు. భవిష్యత్తులో జైలుకు వెళ్లే వ్యక్తులు ప్రజాప్రతినిధులవుతారని ఆ సమయంలో ఊహించి ఉండకపోవచ్చు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వమైనా, ప్రతిపక్షాలైనా నైతిక బాధ్యత తీసుకోవాలని అమిత్ షా అన్నారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపారు. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు. కొచ్చిలో శుక్రవారం జరిగిన ఒక కార్యక్రమంలో కేంద్ర మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన తన ప్రసంగంలో కాంగ్రెస్ పార్టీని, ప్రతిపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డిని లక్ష్యంగా చేసుకొని తీవ్ర ఆరోపణలు చేశారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉంటూ సుదర్శన్ రెడ్డి వామపక్ష తీవ్రవాదానికి అనుకూలంగా తీర్పులు ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వామపక్షాల ఒత్తిడితో సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేసిందని అన్నారు. ఆయన అభ్యర్థిగా ఎంపిక చేయడంతో కేరళలో కాంగ్రెస్ విజయానికి మిగిలి ఉన్న అవకాశం కూడా చేజారిపోయిందని విమర్శించారు. వామపక్ష తీవ్రవాదానికి సహాయం చేయడానికి సల్వా జుడుం లాంటి వారికి వ్యతిరేకంగా తీర్పులు ఇచ్చిన వ్యక్తి ప్రతిపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డి అని అన్నారు. ఆ రోజు ఆయన అలాంటి నిర్ణయం తీసుకోకపోతే 2020 నాటికి వామపక్ష తీవ్రవాదం అంతమై ఉండేదని పేర్కొన్నారు. వామపక్షాల ఒత్తిడితోనే




కాంగ్రెస్ పార్టీ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుదర్శన్ రెడ్డి ఎంపిక చేసిందని ఆరోపించారు. ఆయన సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్న సమయంలో అనేక ప్రసిద్ధమైన తీర్పులు ఇచ్చారు. వాటిలో సల్వా జుడుం కేసు చాలా ముఖ్యమైనది. 2011లో జస్టిస్ సుదర్శన్ రెడ్డి, జస్టిస్ ఎస్ఎస్ నిజ్జర్లతో కూడిన ధర్మాసనం సల్వా జుడుంను రద్దు చేసింది. సల్వా జుడుం అనేది.. కొంతమంది గిరిజన యువకులు మావోల తిరుగుబాటును ఎదుర్కోవడానికి ఏర్పాటయ్యింది.

# సీఎస్ఆర్ నిధులతో మండలానికో అంబులెన్స్



**తెలంగాణలో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో ముందంజ**
**యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్వాసితులకు ఉద్యోగ పత్రాలు**
**ప్రజాభవన్ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి**
**హైదరాబాద్,ఆగస్ట్22 :**

సీఎస్ఆర్ నిధులతో ప్రతి మండలానికి అంబులెన్స్ ఏర్పాటు చేస్తాం అని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. గురుకులాల విషయంలో ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళికలతో వెళ్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎనర్జీ పాలసీ తీసుకొచ్చాం. రెప్పపాటు కూడా విద్యుత్ పోకుండా చర్యలు చేపడుతున్నాం అని అన్నారు. యాదాద్రి పవర్ ప్లాంట్ భూ నిర్వాసితులకు ప్రజాభవన్ లో 320 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన భట్టి.. దాదాపు 500 మంది నిర్వాసితులకు ఉద్యోగాలు ఇస్తున్నామని చెప్పారు. ఆనాడు భూములిచ్చింది ఇందిరమ్మే.. ఈనాడు ఉద్యోగాలు ఇస్తోంది ఇందిరమ్మ సర్కారేనని తెలిపారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని తప్పుడు ప్రచారంచేశారు..కాంగ్రెస్ అంటేనే కరెంట్ అని నిరూపించామన్నారు భట్టి విక్రమార్క.
ఉద్యోగ అవకాశాల ద్వారా పేదరికాన్ని జయించవచ్చని భట్టి విక్రమార్క అన్నారు. విద్య ద్వారా సామాజిక, ఆర్థిక వెనుకబాటును జయించవచ్చన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఉద్యోగ నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్, సీఎస్ఆర్ నిధులతో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. దీనిలో 2,600 మంది విద్యార్థులు చదువుకునేలా వసతులు కల్పిస్తున్నామన్నారు. కన్వెన్షన్, నాన్‌కన్వెన్షన్ ఎనర్జీ అందించే దిశగా చర్యలు చేపడుతున్నాం. దేశంలో అత్యధిక గ్రీన్ పవర్ ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రంగా నిలుస్తున్నాం. రాష్ట్రంలో 29 లక్షల వ్యవసాయ కనెక్షన్లకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నాం. 51 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. ఇకపోతే రాష్ట్రంలో పవర్ ప్రాజెక్టులు కట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. అధికారంలోకి రాగానే న్యూ ఎనర్జీ పాలసీ తీసుకొచ్చామన్నారు. 51 లక్ష కుటుంబాలకు 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ ఇస్తున్నామని తెలిపారు. ఏటా రూ.17 వేల కోట్లు ప్రభుత్వం విద్యుత్ శాఖకు కడుతోందన్నారు భట్టి. విద్యతో పేదరికాన్ని జయించవచ్చని చెప్పారు భట్టి. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తామన్నారు. 5 ఎకరాల్లో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు చేసి 2600 మంది విద్యార్థులు చదువుకునే వసతులు కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ అధ్యక్షుడు రామ్ అరెస్ట్ దుర్మార్గం



**బీజేపీ అంటే ఎందుకంత భయం**
**ప్రభుత్వంపై బండి విమర్శ**
**హైదరాబాద్,ఆగస్ట్22 :**

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అరెస్టును కేంద్ర మంత్రి బండి సంజయ్ ఖండిరచారు. చేవెళ్లలో పార్టీ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తుంటే ఎందుకు అరెస్టు చేశారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా భారత రాష్ట్ర సమితి బాటలోనే నడుస్తోందని మండిపడ్డారు. అరెస్టులతో వైఫల్యాలు కప్పిపుచ్చుకోవాలని ప్రభుత్వం యత్నిస్తోందని విమర్శించారు. తక్షణమే రామచందర్‌రావు, కార్యకర్తలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. భాజపా నాయకులను అక్రమంగా అరెస్టు చేశారని ఆ పార్టీ ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. అరెస్టు చేసిన నాయకులు, కార్యకర్తలను విడుదల చేయాలన్నారు. చేయాల్సింది అరెస్టులు కాదు.. సమస్యల పరిష్కారమని చెప్పారు. నిరంకుశ విధానాలు మానకపోతే ప్రజాక్షేత్రంలో మట్టి కరిపించడం ఖాయమన్నారు.జీహెచ్ఎంసీలో సమస్యల పరిష్కారం కోరుతూ భాజపా శుక్రవారం సచివాలయం ముట్టడికి పిలుపునిచ్చింది. దీంతో పలువురు నేతలను పోలీసులు అరెస్టు చేశారు. మొయినాబాద్ వద్ద ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావును హైదరాబాద్‌కు వస్తుండగా అరెస్టు చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నట్లు కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. చేవెళ్లలో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళ్తున్న ఆయన్ని ఎందుకు అరెస్ట్ చేశారని ఈ సందర్భంగా పోలీసులను ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం గత బీఆర్ఎస్ బాటలోనే పయనిస్తుందని మండిపడ్డారు. బీజేపీ కార్యకర్తల అరెస్టులతో తమ వైఫల్యాలను కప్పి పుచ్చుకోవాలనుకుంటుందంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన నిప్పులు చెరిగారు. అయినా బీజేపీ అంటే అంత భయమెందుకు అని రేవంత్ ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన చేస్తున్న బీజేపీ కార్యకర్తలను అరెస్ట్ చేయడం సిగ్గుచేటు అని అభివర్ణించారు. తక్షణమే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే అరెస్టయిన బీజేపీ కార్యకర్తలందరినీ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి సూచించారు. లేని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.

# ఓట్ల తొలగింపులో రాజకీయ పార్టీల తీరుపై విస్మయం



**బూత్ స్థాయిలో ఓటర్లకు సాయం చేయాలని సుప్రీం సూచన**
**ఓటు సవరణకు గడువు పెంచాలని ఈసీకి ఆదేశం**
**న్యూఢిల్లీ,ఆగస్ట్22 :**

బిహార్‌లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ వివాదంపై సుప్రీం కోర్టు విచారణ కొనసాగింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చి బెంచ్ విచారణ చేపట్టింది. డిలీట్ చేసిన ఓటర్ పేర్లను సరిదిద్దే విషయంలో రాజకీయ పార్టీలు అచేతనంగా ఉండటంపై న్యాయస్థానం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. వీరు వెళ్లి సవరణలో పాల్గొనాలని సూచించింది. రాజకీయ పార్టీలు చొరవతో ముందుకు రావాలని కోరింది. అదే సమయంలో ఎస్ఐఆర్ ప్రక్రియ ఓటర్ ఫ్రెండ్లీగా ఉండాలని పునరుద్ఘాటించింది. డిలీట్ చేసిన పేర్ల విషయంలో ఆధార్ కార్డు లేదా.. ఏదైనా ఆమోదయోగ్య పత్రంతో పాటు చేసే ఆన్‌లైన్ సబ్మిషన్లను అనుమతిస్తాం అని న్యాయస్థానం పేర్కొంది. పేర్ల తొలగింపులపై భారీ సంఖ్యలో ప్రజల నుంచి స్పందన వస్తే దరఖాస్తు సమర్పణల తుది గడువును ఎందుకు పొడిగించకూడదని జస్టిస్ కాంత్ ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించారు. మరోవైపు ఈ ప్రక్రియలో బిహార్ రాజకీయ పార్టీలు కూడా భాగస్వాములై తమ బూత్ స్థాయి ఏజెంట్లతో ఓటర్లకు సాయం చేయాలని కోర్టు పేర్కొంది. సూచించిన 11 పత్రాలు లేదా ఆధార్ ఏదైన ఒక దానిని సమర్పించి.. పేరు తొలగింపుపై అభ్యంతరాలు తెలియజేస్తూ.. పేరు తిరిగి చేర్చాలనే దరఖాస్తు ఇవ్వాలని వెల్లడిరచింది. అదే సమయంలో రాజకీయ పార్టీల మధ్య వివాదాలకు ఓటర్లకు లంకె పెట్టకూడదని జస్టిస్ కాంత్ సూచించారు. ?బిహార్(ఇరశస)లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్)లో తీవ్ర స్థాయిలో అవకతవకలు జరిగాయంటూ దుమారం రేగింది. దీనిని సవాలు చేస్తూ సుప్రీం కోర్టులో దాఖలైన పిటిషన్లపై న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఇప్పటికే ఎస్ఐఆర్ కింద తొలగించిన 65 లక్షల మంది పేర్లను కోర్టు ఆదేశాల మేరకు ఎన్నికల కమిషన్ వెల్లడిరచింది. తొలగించిన ఓటర్ల పేర్లను వెల్లడిరచాలని విపక్షాలు కొన్ని రోజులుగా డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలో రాజకీయ పార్టీలో వెళ్లి ఓటు నమోదును పూర్తి చేయించాలని సూచించింది.



# యూరియా కొరత పేరిట చెప్పుల రాజకీయం

**కావాలనే రైతులను బజారుకీడుస్తున్నారు**
**కేంద్రం నుంచి యూరియా సరఫరాలో కొంత ఆలస్యం**
**మెదక్ ఎంపీ రఘునందన్ రావు వెల్లడి**

**సిద్దిపేట,ఆగస్ట్22 :**

ఆపరేషన్ సిందూర్ వల్ల యూరియా రావడం ఆలస్యమైందని బీజేపీ సీనియర్ నేత, మెదక్ ఎంపీ ఎం. రఘునందన్ రావు వెల్లడిరచారు. శుక్రవారం సిద్దిపేటలో ఎంపీ రఘునందన్ రావు మీడియాతో మాట్లాడుతూ.. కొంత మంది కావాలని యూరియా కొరత పేరిట చెప్పులను లైన్‌లో పెట్టించి మరీ రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. 50 వేల మెట్రిక్ టన్నుల యూరియాను వారం రోజుల్లో తెలంగాణకు తీసుకు వస్తామని ఆయన హామీ ఇచ్చారు. రైతులకు యూరియా ఇచ్చేది బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కాదని కేంద్ర ప్రభుత్వం మాత్రమే అని ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు గుర్తు చేశారు. రైతులందరికి సరిపడే యూరియాను వారం రోజుల్లో అందిస్తామన్నారు. కొంత మంది యూరియాను కృత్రిమ కొరత సృష్టిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు ఆయన ఆదేశించారు. రాజకీయ నాయకుల తప్పుడు ఆరోపణలను నమ్మవద్దని.. అలాగే ఆందోళన చెందవద్దంటూ రైతులకు సూచించారు. ఇక ప్లెక్సీల కోసం దిగజారి రాజకీయం తాము చేయమని స్పష్టం చేశారు. ఇలాంటి తప్పుడు పనులు చేసే వారికి వచ్చే ఎన్నికల్లో డిపాజిట్ సైతం రాదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు జోస్యం చెప్పారు. రాష్ట్రాల మధ్య వివక్ష చూపుతున్నారంటూ ప్రధాని మోదీపై కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. రాష్ట్రాల్లో ఎవరు అధికారంలో ఉన్నా కేంద్ర ప్రభుత్వం సమదృష్టితో.. సమన్యాయం చేస్తుందని తెలిపారు. ఒక్కొక్క గ్రామ పంచాయతీ భవనానికి రూ. 20 లక్షలు, అంగన్వాడీ కేంద్రానికి రూ. 10 లక్షలు నిధులను కేంద్రం విడుదల చేస్తుందని చెప్పారు. సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్, దుబ్బాక, సిద్దిపేట నియోజక వర్గాల్లో 26 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 2. 8 కోట్లు కేటాయించారని వివరించారు. కాంగ్రెస్ నాయకులు పనుల జాతర పేరిట కొబ్బరి కాయలు కొడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. కేంద్రం ఇచ్చే నిధులను వారు ఎలా ఖర్చు చేస్తారని ప్రశ్నించారు. వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. మెదక్ జిల్లాలోని 27 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 2. 10 కోటలు నిధులు మంజూరు చేశామని వివరించారు. మెదక్ లోక్ సభ నియోజకవర్గ పరిధిలో 56 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 4. 6 కోట్ల నిధులు కేంద్రం విడుదల చేసిందని గుర్తు చేశారు. పనుల జాతర పేరిట రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించే పనుల్లో 75 శాతం నిధులు కేంద్రం ఇచ్చిందని.. మిగిలిన 25 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు.

# వీధికుక్కల బెడదపై సుప్రీం కీలక ఆదేశాలు



**బహిరంగ ప్రదేశాల్లో ఆహారం నిషేధం**
**నిర్దేశిత స్థలాల్లోనే ఆహార ఏర్పాట్లు**

**న్యూఢిల్లీ, ఆగస్ట్22 :**

వీధి కుక్కల బెడదకు సంబంధించి సుప్రీంకోర్టు శుక్రవారం కీలక ఆదేశాలు వెలువరించింది. వీధులు లేదా బహిరంగ ప్రదేశాల్లో వీటికి ఆహారం అందించడం చట్టవిరుద్ధమని స్పష్టం చేసింది. వీధి కుక్కలకు నిర్దేశిత ప్రాంతాల్లోనే ఆహారం అందించాలని, ఇందుకోసం అధికారులు ప్రతి వార్డులో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయాలని పేర్కొంది. ఆ ప్రాంతాల్లో మాత్రమే ఆహారం అందించాలని సూచిస్తూ నోటీసు బోర్డులు ఏర్పాటుచేయాలని వెల్లడిరచింది. దీనిని ధిక్కరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించింది. వీధి కుక్కల బెడదను తగ్గించే క్రమంలో సుప్రీం ఈ ఆదేశాలు ఇచ్చింది. ఎట్టి పరిస్థితుల్లోనూ వీధుల్లో కుక్కలకు ఆహారం ఇవ్వకూడదని, ఈ ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. నియంత్రణ లేకుండా ఆహారం ఇవ్వడం వల్ల అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకుంటున్నాయని వచ్చిన నివేదికలను పరిగణనలోకి తీసుకొని ఈ ఆదేశాలు జారీచేస్తున్నట్లు చెప్పింది. సామాన్య పౌరులు వీధుల్లో నడిచేటప్పుడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇటువంటి పద్ధతికి స్వస్తి పలకాలని అభిప్రాయపడిరది.ఢిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతం నుంచి వీధి కుక్కలన్నింటినీ తరలించాలంటూ ఆగస్టు 11న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. వీటి దాడులు పెరిగిపోవడంపై ఆందోళన వ్యక్తంచేసిన ద్విసభ్య ధర్మాసనం దిల్లీలో అవి ఎక్కడా కనిపించడానికి వీల్లేదని, వీటిని షెల్టర్లకు తరలించాలని తీర్పు చెప్పింది. ఈ ఆదేశాలపై తీవ్ర అభ్యంతరాలు, నిరసనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్.వి. అంజరియాతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారించింది. ఈసందర్భంగా రేబిస్ లక్షణాలు లేదా విపరీత ప్రవర్తన కలిగిన కుక్కలు మినహా ఇప్పటివరకు షెల్టర్లకు తరలించిన వాటిని విడుదల చేయాలని ఆదేశించింది. వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ చేసిన తర్వాత వాటిని ఎక్కడ నుంచి తీసుకొచ్చారో అక్కడే విడిచిపెట్టాలని పేర్కొంది. ఇందుకు సంబంధించి ఆగస్టు 11న ఇచ్చిన తీర్పును సవరించిన న్యాయస్థానం.. తదుపరి విచారణ ఎనిమిది వారాలకు వాయిదా వేసింది.

# సహస్ర హంతకుడు పక్కింటి బాలుడు

**దొంగతనానికి వచ్చి హత్య చేసినట్లు గుర్తింపు**
**బాలుడిని అదుపులోకి తీసుకుని విచారణ**

**హైదరాబాద్,ఆగస్ట్22 :**

నగరాన్ని కలచివేసిన కూకట్‌పల్లి బాలిక సహస్ర హత్య కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. 12 ఏళ్ల బాలికను హత్య చేసిన నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. దర్యాప్తులో భాగంగా పోలీసులు అనుమానితులపై దృష్టి సారించగా, సహస్ర ఇంటికి పక్కనే ఉన్న భవనంలో నివసిస్తున్న పదవ తరగతి విద్యార్థి ఈ హత్యకు కారణమని తేలింది. అతడు దొంగతనం కోసం సహస్ర ఇంట్లోకి వెళ్లగా, ఆ సమయంలో బాలికను చూసి భయపడి ఆమెను హతమార్చినట్లు విచారణలో వెల్లడైంది. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు. సహస్ర హత్య వెనుక ఉన్న నిజం వెలుగులోకి రావడంతో, స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. ఈ ఘటనతో కూకట్‌పల్లి ప్రాంతం తీవ్ర కలకలం రేపింది. చిన్నారి హత్యకు కారణమైన నిందితుడు ఒక స్కూల్ విద్యార్థి కావడం స్థానికులను మరింత షాక్‌కు గురి చేసింది. ప్రస్తుతం పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# గోదావరికి తగ్గిన వరద ఉధృతి

**భద్రాచలం వద్ద నెమ్మదించిన గోదావరి**
**కృష్ణానదికి కొనసాగుతున్న ప్రవాహం**

**హైదరాబాద్,ఆగస్ట్22 :**



ఎగువన కురిసిన భారీ వర్షాలు, వస్తున్న వరదతో ఉగ్రరూపం దాల్చిన గోదావరి క్రమంగా తగ్గుముఖం పడుతోంది. గురువారం రాత్రి 8 గంటలకు భద్రాచలం వద్ద నీటిమట్టం 51.9 అడుగులు ఉండగా వరద ప్రవాహం 13.66 లక్షల క్యూసెక్కులుగా నమోదైంది. రాత్రి 11 గంటలకు నీటిమట్టం తగ్గుముఖం పట్టి 51.4 అడుగులకు చేరింది. బుధవారం అర్ధరాత్రి 12 గంటలకు 48.6 అడుగులు ఉండగా గురువారం తెల్లవారుజామున 3 గంటలకు 49.5 అడుగులకు పెరిగింది. ఉదయం 6 గంటలకు 50.3, 9 గంటలకు 50.9, మధ్యాహ్నం 12 గంటలకు 51.4, 3 గంటలకు 51.9 అడుగులకు చేరింది. 5 గంటల పాటు అదేస్థాయిలో నిలకడగా కొనసాగింది. రాత్రి 9 గంటలకు 51.7, 10 గంటలకు 51.5, 11 గంటలకు 51.4 అడుగులకు తగ్గింది. శుక్రవారం తెల్లవారుజామునకల్లా ఈ ప్రవాహం మరింత తగ్గినట్లుగా అధికారులు అంచనా వేస్తున్నారు. వివిధ ప్రాజెక్టులకు వరద ప్రవాహం కొనసాగుతోంది. గురువారం దుమ్ముగూడెం (సీతమ్మసాగర్)కు 13.23 లక్షల క్యూసెక్కుల వరద వచ్చి చేరింది. సమ్మక్క సాగర్ (తుపాకులగూడెం) బ్యారేజీకి 8.26 లక్షలు, మేడిగడ్డకు 7.40 లక్షల క్యూసెక్కుల ఇన్ఎ□`లో రాగా.. వచ్చింది వచ్చినట్లే దిగువకు వదిలిపెట్టారు. గోదావరి ఉధృతితో తెలంగాణఏపీ సరిహద్దులోని అల్లూరి జిల్లా యటపాక మండలం రాయనిపేట వద్ద జాతీయ రహదారిపై వరద నీరు వచ్చి చేరింది. ముందు జాగ్రత్తగా వాహనాల రాకపోకలను నిలిపివేశారు. భద్రాచలంచర్ల మార్గంలో కూడా రాకపోకలకు అంతరాయం ఏర్పడిరది. గోదావరి ఉగ్రరూపంతో ఏపీలోని ఏలూరు జిల్లా వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో 29 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఈ రెండు మండలాల్లో లోతట్టు ప్రాంతాలు, రహదారులపైకి వరద చేరుకోవడంతో బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. శబరి నది ఉధృతి కారణంగా వేలేరుపాడు మండలంలోకి వరద అంతకంతకు పెరుగుతూనే ఉంది. భద్రాచలం నుంచి దిగువకు 13.60 లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుండటంతో వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లోని గ్రామాలను వరద చుట్టుముట్టింది. కుక్కునూరు మండలంలో 1,222 కుటుంబాలు, వేలేరుపాడు మండలంలో 2,468 కుటుంబాలు ముంపు బారిన పడ్డాయి. కర్ణాటకలో కురుస్తున్న వర్షాలతో కృష్ణా, భీమా, తుంగభద్ర నదులకు వరద పెరుగుతోంది. శ్రీశైలం ప్రాజెక్టుకు 5.40 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. దీంతో ప్రాజెక్టు అధికారులు పది గేట్లు ఎత్తి 4.20 లక్షల క్యూసెక్కులను నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు 4.32 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. 26 క్రస్ట్ గేట్ల నుంచి 3.81 లక్షల క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. జల విద్యుత్ కేంద్రాల్లో జోరుగా ఉత్పత్తి జరుగుతోంది. జూరాల, సుంకేసుల నుంచి పెరుగుతూనే ఉంది. జలాశయం ఇన్‌ఫ్లో 5,40,756 క్యూసెక్కులు కాగా.. ఔట్‌ఫ్లో 5,16,493 క్యూసెక్కులుగా ఉంది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 30 వేల క్యూసెక్కులు, ఎడమగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 29,648 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. 10 స్పిల్‌వే గేట్ల ద్వారా 4,21,530 క్యూసెక్కుల నీరు నాగార్జునసాగర్‌కు విడుదల అవుతోంది. ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టు నీటిమట్టం 882.10 అడుగులకు చేరింది. ప్రస్తుతం ప్రాజెక్టు నీటి నిల్వ 199.73 టీఎంసీలుగా కొనసాగుతోంది. శ్రీశైలం నుంచి భారీగా నీరు విడుదలవుతుండటంతో దిగువన ఉన్న నాగార్జునసాగర్ జలాశయానికి వరదనీరు పోటెత్తుతోంది. సాగర్‌కు 4.45 లక్షల క్యూసెక్కుల ఇన్ఎ□`లో వస్తుండగా.. 26 గేట్లు ఎత్తి..4.18 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు

విడుదల చేస్తున్నారు. 22 గేట్లను 10 అడుగల మేర, నాలుగు గేట్లను 13 అడుగుల మేర ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. స్పిల్‌వే ద్వారా 3.67 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల అవుతోంది. కుడి కాల్వకు 9,019 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 6,401 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 583.20 అడుగుల నీటి మట్టం ఉంది. సాగర్ పూర్తి నీటినిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 292.24 టీఎంసీల నీరు నిల్వ ఉంది.



# గౌరవెల్లి ప్రాజెక్టుకు భూసేకరణ

**మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**

**హైదరాబాద్,ఆగస్ట్22 :**

గౌరవెల్లి ప్రాజెక్టుకు భూసేకరణ జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రాజెక్టులను పూర్తి చేయడం,రైతులకు న్యాయం చేయడం లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మల్లారంలో ఆయన పర్యటించారు. అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వీర్లగడ్డ తండాలో పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. హనుమకొండ జిల్లాలో భూసేకరణకు రూ.25 కోట్లు కేటాయించి నట్లు చెప్పారు. ఎన్జీటీ కేసుకు సంబంధించి ప్రభుత్వం రూ.10 కోట్లు చెల్లించిందని తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తిచేసి ఈ ప్రాంత రైతులకు నీరందిస్తామని పేర్కొన్నారు. రైతులను రెచ్చగొట్టేలా భారత రాష్ట్ర సమితి వ్యవహరిస్తోందని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేసి రిజర్వేషన్లు సాధించుకోవాలన్నారు.

# కేసీఆర్ పాలనలో యూరియా కొరత లేదు



**ముందస్తు ప్రణాళికతో గ్రామాల్లోకి సరఫరా**
**అసమర్థ పాలనతో ఇప్పుడు అనేక సమస్యలు**
**ప్రజలకు కూడా కేసీఆర్ పాలనంటే తెలిసింది**
**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**హైదరాబాద్,ఆగస్ట్22 :**

మాజీ సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణలో యూరియా కొరత ఎప్పుడూ రాలేదని, ఇప్పుడు పరిపాలన చేతకాని వారి వల్లనే ఈ దుస్థితి ఏర్పడిరదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఫైర్ అయ్యారు. కేసీఆర్ ముందుచూపు, పాలన అంటే ఏంటో జనాలకు ఇప్పుడు అర్థమైందని.. రైతును అరిగోస పెడుతున్న వారి పతనం ప్రారంభమైందన్నారు. నాడు కేసీఆర్ యూరియా కోసం ముందస్తు ప్రణాళికలు రూపొందించారన్నారు. వ్యవసాయ అధికారుల నుంచి రైల్వే శాఖ వరకు కేసీఆర్ స్వయంగా సమన్వయం చేశారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. చిల్లర రాజకీయాలు చేసే అసమర్థుల వల్లే రైతులకు ఈ కష్టాలు వచ్చాయి. వందేళ్ల విజన్ ఉన్న కేసీఆర్‌కు, బూతులు మాట్లాడే వారికి తేడా ప్రజలకు అర్థమైంది. యూరియా కోసం ప్రత్యేకంగా గూడ్స్ ట్రెయిన్లు, లారీలు ఏర్పాటు చేయించారు. గ్రామాల్లోనే యూరియా సరఫరా చేసేలా పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. కేసీఆర్ పాలనలో తెలంగాణలో యూరియా కొరత ఎప్పుడూ రాలేదు. ఇప్పుడు పరిపాలన చేతకాని వారి వల్లనే ఈ దుస్థితి నెలకొంది’ అని కేటీఆర్ ఫైర్ అయ్యారు. ఆగస్టు మొదటి వారం నుంచి వర్షాలు కురుస్తుండటంతో రైతులకు యూరియా ఆవశ్యకత ఏర్పడిరది. వరి, పత్తి, కందులు, మొక్కజొన్న, మిర్చి, బంతి లాంటి పంటలకు యూరియా వేసే సమయం కాబట్టి రైతులు ఎగబడుతున్నారు. సహకార సంఘాలు, ప్రైవేటు డీలర్ల వద్దకు పరుగులు తీస్తున్నారు. డిమాండుకు సరిపడా ఎరువులు లేకపోవడంతో.. దుకాణాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారు.కొన్నిచోట్ల రైతులు యూరియా కోసం వారం రోజులుగా పట్టాపాస్ పుస్తకాలు, చెప్పులు వరుసలో పెడుతున్నారు. ఇంకొందరైతే అక్కడే నిద్రిస్తున్నారని అన్నారు. కేసీఆర్ హయాంలో ఏనాడూ కూడా రైతులు ఎరువుల కోసం రోడ్డెక్కలేదు. ధర్నా చేయలేదు. కానీ కాంగ్రెస్ పాలనలో మాత్రం అన్నదాతలు అరిగోస పడుతున్నారు. ఎరువుల కోసం రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిరది. ఒక్క యూరియా బస్తా కోసం వ్యవసాయ సహకార సంఘాల కార్యాలయాల వద్ద బారులు తీరుతున్నారు. ఈ పరిస్థితులపై కేటీఆర్ స్పందిస్తూ.. కేసీఆర్ పాలనను గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో రైతులకు జరిగిన మేలును వివరించారు. వ్యవసాయ అధికారులతో కేసీఆర్ వరుస సమీక్షలు నిర్వహించే వారు. కేంద్రానికి సీజన్‌కు ముందే లెక్కలతో సహా వినతులు ఇచ్చే వారు. ఏపీలోని నౌకాశ్రయాలకు మన ఆఫీసర్లను పంపి ఆదేశాలు ఇప్పించేవారు. దక్షిణమధ్య రైల్వే అధికారులకు స్వయంగా కేసీఆర్ ఫోన్లు చేసేవారు. 25 స్పెషల్ గూడ్స్ రైళ్ల ఏర్పాటుకు ప్రత్యేకంగా విజ్ఞప్తులు చేసేవారు. పక్కరాష్ట్రం రవాణా శాఖ మంత్రితో నేరుగా సంప్రదింపులు, ఏకంగా 4 వేల లారీలను రంగంలోకి దించేలా సన్నాహాలు చేసేవారు. పోర్టుల నుంచి నేరుగా మండలాలకు తరలించే వ్యూహాలు, ప్రతి రైతుకు సమయానికి యూరియా అందేలా చర్యలు తీసుకున్నారు. నేరుగా గ్రామాల్లోనే సరఫరా చేసేలా పకడ్బందీ ఏర్పాట్లు, తెలంగాణలో ఏ ప్రాంతంలోనూ కొరత రాకుండా జాగ్రత్తలు తీసుకునేవారు అని కేటీఆర్ పేర్కొన్నారు. పరిపాలన తెలియని అసమర్థులు.. రాజ్యమేలడం వల్లే రైతులకు ఈ కష్టాలు.. కన్నీళ్లు మిగిలాయన్నారు.

# లైసెన్స్‌డ్ కేబుల్స్ తప్ప అన్నీ తొలగించండి



**పుట్టినరోజు నాడే బాలుడు తండ్రికి కొరివి పెట్టాడు**
**ఈ ఘటన నన్ను ఎంతో కలచి వేసింది**
**కేబుల్ వైర్ల తొలగింపు విచారణలో జస్టిస్ బీమపాక**

**హైదరాబాద్,ఆగస్ట్22 :**

పుట్టిన రోజు నాడే తండ్రికి తలకొరివి పెట్టిన బాలుడు ఘటనపై జస్టిస్ నగేష్ బీమాపాక ఉద్వేగ భరిత వ్యాఖ్యలు చేశారు. కేకు కోయాల్సిన తొమ్మిదేళ్ల బాలుడు తలకొరివి పెట్టడం తనను తీవ్రంగా కలచి వేసిందని జస్టిస్ నగేష్ భావోద్వేగానికి గురయ్యారు. విద్యుత్ ప్రమాదంపై ఎవరికి వారు చేతులు దులుపుకుంటే ఎలా అని ప్రశ్నించారు. ప్రజల ప్రాణాలకు బాధ్యులు ఎవరని జస్టిస్ నగేష్ బీమాపాక ప్రశ్నించారు. ఈ ఘటనతో ప్రతి హృదయం పగిలిపోయిందని.. అందరం బాధ్యులమేనని జస్టిస్ నగేష్ పేర్కొన్నారు. ఈ విషయంలో సమాజం సిగ్గుతో తలదించుకోవాలని జస్టిస్ బీమాపాక నగేష్ చెప్పుకొచ్చారు. నెట్‌వర్క్ కేబుల్ వైర్ల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం మరోసారి విచారణ జరిగింది. రామంతాపూర్ ఘటన తర్వాత హైదరాబాద్‌లోని పలు ఏరియాల్లో కేబుల్ వైర్లను విద్యుత్ అధికారులు కట్ చేశారు. వైర్లకు తిరిగి కనెక్షన్ ఇచ్చేలా ఆదేశాలు ఇవ్వాలని ఎయిర్టెల్ సంస్థ కోరింది. అయితే, ఎయిర్టెల్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. లైసెన్సు తీసుకున్న కేబుల్స్ తప్ప ఏవీ ఉంచవద్దని జస్టిస్ నగేష్ బీమాపాక ఆదేశాలు జారీ చేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటంపై జస్టిస్ నాగేష్ బీమాపాక సీరియస్ అయ్యారు. రామంతాపూర్‌లో ఐదుగురు మరణించిన ఘటనను ఈ సందర్భంగా జడ్జి ప్రస్తావించారు. తదుపరి విచారణను వచ్చే సోమవారానికి తెలంగాణ హైకోర్టు వాయిదా వేసింది.



# 25న తెలంగాణ కేబినేట్ భేటీ

**బీసీ రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలపై చర్చ**
**కాళేశ్వరం నివేదికపైనా చర్చించే అవకాశం**

**హైదరాబాద్,ఆగస్ట్22 :**

తెలంగాణ మంత్రివర్గ సమావేశం సచివాలయంలో ఈనెల 25న సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరగనుంది. స్థానిక సంస్థల ఎన్నికలపై కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశముందని సమాచారం. మరోవైపు పంచాయతీ ఎన్నికల కోసం హైకోర్టు విధించిన గడువు సెప్టెంబరు 30తో ముగియనుంది. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, ఎన్నికలపై కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశముంది. శనివారం జరగనున్న టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ వ్యూహం ఖరారు కానుంది. రాష్ట్రపతి వద్ద తేలకపోతే పార్టీ పరంగా బీసీలకు 42శాతం సీట్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సోమవారం జరగనున్న కేబినెట్ సమావేశంలో పాత రిజర్వేషన్ల ప్రకారం.. ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయం తీసుకొని రాష్ట్ర ఎన్నికల సంఘానికి సమాచాం పంపించే వీలుంది. కాళేశ్వరం కమిషన్ నివేదిక అంశంలో హైకోర్టు విచారణపై కూడా చర్చించి.. అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై కూడా నిర్ణయం తీసునే అవకాశం ఉంది. దీనికోసం ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కాళేశ్వరం నివేదికపై ఎప్పుడు చర్యలు తీసుకుంటారని ఇటీవల హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించగా అసెంబ్లీలో నివేదిక ప్రవేశపెట్టిన అనంతరం చర్యలు తీసుకుంటామని న్యాయస్థానానికి ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. ఈ నేపథ్యంలో కాళేశ్వరం నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టేందుకు ఈ భేటీలో తేదీలను ఖరారు చేయనున్నట్టుగా తెలుస్తోంది.

## వైద్య శిబిరాలను వినియోగించుకోండి



- ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా
- గ్రామాల్లో జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన

**శెనార్తి మీడియా, తలమడుగు :**

వర్షాల అనంతరం వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున గ్రామాల్లో నిర్వహించే వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శుక్రవారం మండలంలో వరద ప్రాంతాలను జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ఉండం గ్రామంలో వైద్య శిబిరం, కొత్తూరు శివారంలో పంట నష్ట పరిశీలన, తలమడుగు ఫ్యాక్స్ కేంద్రం, గోదాంలో యూరియా స్టాక్ వివరాలు పరిశీలించారు. ఒక్కోక్క రైతుకు ఎక్కువ బస్తాలు ఇచ్చినట్లు రిజిస్ట్రర్లో ఉండడంతో సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి రైతుకు ఎరువులు అందేలా చూడాలన్నారు. అనంతరం చర్చి కాలనీలో ఇండ్లలో వరద నీరు చేరండంతో ఇండ్లను పరిశీలించారు. ఇండ్లలో రాకుండా ప్రత్నామ్నాయంగా కల్వర్టు నిర్మాణానికి నివేదికలు అందించాలని అధికారులను సూచించారు. అలాగే డొర్లి గ్రామంలోని శిథిలావస్థలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవలే కురిసిన వర్షాలకు జిల్లాలో పంటలు రహదారులు, వంతెనలు దెబ్బతిన్నాయని ఈ క్రమంలో మండలంలో పంటలు, లోలైన్ ఏరియాలు, రహదారులు దెబ్బతిన్న వివరాలను సంబధిత అధికారులు సర్వే నిర్వహిస్తున్నారని, ప్రత్యామ్నాయ, శాశ్వత పరిష్కార సర్వే నిర్వహించి నివేదికలను ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందని తెలిపారు. ఇంటి ఆవరణను శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిలువకుండ చూడాలని సూచించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ రాజ్ మోహన్, డీఏవో శ్రీధర్ స్వామి, ఎంపీడీవో శంకర్, ఏవో ప్రమోద్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పద్మాకర్ రెడ్డి, ఏఈ నారాయణ, ఏఈవో స్ఫూర్తి, మాజీ జడ్పీటీసీ గణేష్ రెడ్డి, కిసాన్ మిత్ర కోఆర్డినేటర్ రామకాంత్ యాదవ్, గ్రామస్తులు శ్రీనివాస్ రెడ్డి, రవికాంత్ యాదవ్, ఇంద్రసేన రెడ్డి, సునీత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# పొలాల.. ఎద్దుల జాతర

- అధికారికంగా పొలాల పండుగ..
- తాంసి మండల కేంద్రంలో నిర్వహణ..
- జాతరకు ఏర్పాట్లు పూర్తి..
- వేడుకల్లో పాల్గొననున్న ప్రజాప్రతినిధులు, అధికారులు..

**శెనార్తి మీడియా,ఆదిలాబాద్:**

వ్యవసాయంలో రైతుకు ఆసరాగా నిలుస్తున్న బసవన్నలకు ప్రత్యేకమైన పండుగ పొలాల..జిల్లాలోని వివిధ మండలాల్లో ప్రతీఏటా కన్నుల పండువగా నిర్వహిస్తారు.ఆదిలాబాద్ జిల్లాలో అధికారికంగా పొలాల అమావాస్య పండుగను మొట్టమొదటి నిర్వహించనున్నారు.ఇందులో భాగంగానే జిల్లాలోని తాంసీ మండల కేంద్రంలో వేడుకలు నిర్వహించేందుకు నిర్ణయించారు.దీనికి కావాల్సిన ఏర్పాట్లను కలెక్టర్ రిజర్షి షా పరిశీలించారు.పోలాల అమావాస్య పండుగ ముఖ్యంగా మహారాష్ట్ర లోని పలు ప్రాంతాలలో నిర్వహిస్తారు,మహారాష్ట్రకి అతి సమీపంలో ఉండటం వల్ల జిల్లాలో గత కొన్ని దశాబ్దాల కాలంగా ఈ పొలాల పండగను ఘనంగా నిర్వహిస్తారు.

**నేడు తాంసిలో అధికారికంగా పొలాల జాతర..**

రైతుల,బసవన్నలకు మధ్య ఉన్న అనుబంధానికి ప్రతీకగా పొలాల అమావాస్య పండుగ జరుపుకుంటారు.ఈ ఏడాది తాంసి మండల కేంద్రంలో అధికారికంగా పొలాల పండుగ జాతరను నిర్వహించనున్నారు.ఇప్పటికే అధికారులు అన్ని



ఏర్పాట్లు పూర్తి చేశారు.కలెక్టర్ రాజర్షి షా,ఉన్నతాధికారులతో కలిసి మండల కేంద్రాన్ని సందర్శించి పండుగ నిర్వహణ కోసం స్థలాన్ని పరిశీలించారు. ఇప్పటికే గ్రామస్తులు ప్రజాప్రతినిధులతో పాటు, అధికారులకు ఆహ్వాన పత్రికలు అందజేశారు.ఇక్కడ పొలాల పండుగ అధికారికంగా నిర్వహించడంతో రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు వస్తుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**తాంసిలో సందడే సందడి..**

అధికారికంగా తాంసీ మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లను పూర్తి చేశారు.దీంతో బసవన్నలను పూలతో, రంగురంగుల వస్త్రాలతో అలంకరించి ఊరంతా ఊరేగింపు చేస్తారు.డప్పు వాయిద్యాలతో ఊరంతా సందడి చేస్తారు.ఇక్కడ బసవన్నల చుట్టూ పిల్లలు తిరుగుతూ ఊరేగింపులో పెద్దలతో పాటు పిల్లలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తారు.దీంతో అధికారులు ప్రజాప్రతినిధుల రాకతో సందడి నెలకొననుంది.

## వేడుకలకు తరలిరండి

- డాక్టర్ కడిగిరి రవికిరణ్ యాదవ్

**శెనార్తి మీడియా, ఆదిలాబాద్:**



తాంసి గ్రామంలో పొలాల పండుగను రాష్ట్రస్థాయి లో అధికారికంగా నిర్వహించనున్నట్లు డాక్టర్ కడిగిరి రవి కిరణ్ యాదవ్ తెలిపారు. జిల్లా అధికారులు, గ్రామ ప్రజలు కలిసి సాయి వైకుంఠ ట్రస్ట్ సభ్యులతో కలిసి వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శనివారం ట్రస్ట్ సౌజన్యంతో పండుగ జరుగనుందని ఆయన వివరించారు. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే, ఎంపీతో పాటు పర్యా టక శాఖ మంత్రి హాజరుకానున్నారని తెలిపారు. రాష్ట్ర స్థాయి పండుగగా గుర్తింపు పొందే విధంగా పండుగను ఘనంగా నిర్వహించనున్నామని, బంధు వులు, మిత్రులు, శ్రేయోభిలాషులు సమయానికి హాజరై విజయవంతం చేయాలని మాజీ సర్పంచ్ కృష్ణ కోరారు.



## ఘనంగా పొలాల అమావాస్య పండగ..

### బసవన్నలకు పూజలు చేసిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి..





**శెనార్తి మీడియా,ఆదిలాబాద్:**

నిత్యం రైతుకి సహాయపడే పశువులను పూజించే గొప్ప పండగ పొలాల అమావాస్య పండుగ అని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు.మావలలోని ఆయన నివాసంలో పొలాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మట్టితో చేసిన ఎడ్లకు శ్రీకాంత్ రెడ్డి,అయన సోదరుడు ప్రశాంత్ రెడ్డి, కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించిన అనంతరం సాయంత్రం గ్రామంలోని ఎడ్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గ్రామంలోని హనుమాన్, పోచమ్మ ఆలయాల్లో డప్పు చప్పుళ్ల నడుమ ఎడ్ల ఊరేగింపు ఏంతో వేడుకగా నిర్వహించారు.రైతులు, యువకులు, గ్రామ ప్రజలు ఎంతో ఉత్సాహంగా ఎడ్ల ఊరేగింపులో పాల్గొన్నారు.

## తలమడుగు లో ఘనంగా పొలాల పండగ

**శెనార్తి మీడియా, తలమడుగు:**

మండలంలో గురువారం పొలాల అమావాస్య ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంతోపాటు సుంకిడి, భరంపూర్, కుచులాపూర్, సాయిలింగి తదితర గ్రామాల్లో పొలాల పండగను ఘనంగా నిర్వహించారు. రైతులు బసవన్నలకు అలంకరించి హనుమాన్ ఆలయాల చుట్టు ప్రదక్షణలు చేయించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. రుయ్యాడి గ్రామంలో నిర్వహించిన



పొలాల వేడుకల్లో విజయ డైయిరీ మాజీ చైర్మన్ లోక భూమారెడ్డి తొరణం కట్టి పండగను ప్రారంభించారు.





## ఇష్టారీతిన ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక..

- కాంగ్రెస్ నేత మంచాల మల్లయ్య యాదవ్..

**శెనార్తి మీడియా,ఆదిలాబాద్:**



ఆదిలాబాద్ పట్టణంలోని వార్డ్ నెం.4 అనుకుంటలో ఇస్టారీతిన ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియ జరిగిందని కాంగ్రెస్ నేత,ఇందిరమ్మ కమిటీ సభ్యులు మంచాల మల్లయ్య యాదవ్ ఆరోపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనుకుంట గ్రామానికి చెందిన అనర్హులైనటువంటి భూమి, ఇల్లు ఉన్నటువంటి ముగ్గురికి ఇందిరమ్మ ఇళ్లకు ఎంపిక చేశారన్నారు.పేదవాడికి కాకుండా..ఇస్తారీతిన ఎంపిక ప్రక్రియ జరిగిందని.. వార్డ్ ఆపీసర్ సైతం కమిటీ సభ్యుల ప్రమేయం లేకుండానే ఎంపిక ఫైనల్ చేశారన్నారు.దీనిపై అధికారులు దృష్టి సారించి.. అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు అందేలా చూడాలన్నారు.దీనిపై మరోసారి విచారణ జరపాలని కోరారు..



## బహుమతులను ప్రధానం చేసిన మహేందర్ యాదవ్

**శెనార్తి మీడియా, భీంపూర్ :**

పొలాల అమావాస్య పండగను మండలంలోని వడూర్, అర్లి టి గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. సామజిక కార్యకర్త మంగదుడ్ల మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో వడూర్, అర్లిటి గ్రామాల్లో చూడముచ్చటగా బసవన్నలను అలకరించిన రైతులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ రైతు నేస్తలైన బసవన్నలను పూజించుకోవడం రైతుల్లో గొప్ప పండగ అన్నారు. కుల మతాలకు అతీతంగా భక్తి శ్రద్దలతో జరుపుకోవడం మత సామారస్యం తో ఐక్యమతానికి పొలాల పండగ నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వడూర్ గ్రామ పెద్దలు హన్మాండ్లు యాదవ్, మాజీ సర్పంచ్ హన్మాందాస్ యాదవ్, రమణ రెడ్డి, సుదర్శన్, సంజీవ్ రెడ్డి, కావటి దేవరెడ్డి, అడ్డి శ్రీనివాస్ రెడ్డి, నాగన్న, అనిల్ యాదవ్, అర్లి టీ మాజీ సర్పంచ్ గొల్లి లస్మయ్య, విడిసి చైర్మన్ ఓమన్న, గ్రామ పెద్దలు కామన్ అశోక్,రాహుఫ్, నందు, ఉల్లాస్ పటేల్, గజానాన్ యాదవ్, గంగయ్య, మాజీ ఎంపీటీసీ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మెగాస్టార్ పుట్టినరోజు వేడుకలు...



**శెనార్తి మీడియా, తలమడుగు:** పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదిలాబాద్ జిల్లా శ్రీ అంజనీపుత్ర సేవా సమితి ,మెగా ఫ్యామిలీ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులు శ్రీరామ్ అనిల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తలమడుగు మండలంలోని సాయిలింగి వృద్ధాశ్రమంలో వృద్ధులకు పళ్ళు పలహారాలు అందించి దుప్పట్ల పంపిణీ చేశారు. అనంతరం అభిమానులు రక్తదానం చేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షుడు కార్తీక్, అభిమానులు వినయ్, సంతోష్, వివేక్ ,రవితేజ, సందీప్, సుధాకర్, ధీరజ్, రమకాంత్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన సబ్ రిజిస్ట్రార్

**శెనార్తి మీడియా, ఆదిలాబాద్:** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఏసీబీ అధికారుల దాడులు ప్రభుత్వ ఉద్యోగుల్లో కలకలం రేపుతున్నాయి. తాజాగా ఆదిలాబాద్ మరో అవినీతి అధికారి ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. ఏసీ బీ అధికారులు ఆదిలాబాద్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో శుక్రవారం దాడులు నిర్వహించారు. సబ్ రిజి స్ట్రార్ శ్రీనివాస్ ఓ వ్యక్తి నుంచి ₹ 5వేలు లంచం తీసుకుం టూ పట్టుబడ్డాడు. ఏసీబీ అధికారులు ఆధారాలతో ఆయనను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో ఏసీబీ డీఎస్పీ మధు, సీఐలు కిరణ్ రెడ్డి, స్వామి సిబ్బంది పాల్గొన్నారు.





# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- **మంత్రి గడ్డం వివేకానంద**

**శెనార్తి మీడియా, చెన్నూరు:**

రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని కార్మిక, ఉపాధి శిక్షణ, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. కోటపల్లి మండలం దేవులవాడలో సి.సి. రోడ్లు, సెంట్రల్ లైటింగ్ సిస్టం, భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. కొల్లూరులో అంగన్వాడీ కేంద్రానికి భూమి పూజ చేశారు. గ్రామాల్లో 20 లక్షలతో పంచాయతీ కార్యాలయాలు, 12 లక్షలతో అంగన్వాడీ కేంద్రాలు నిర్మాణం జరుగుతుందని తెలిపారు. చెన్నూరులో 2 కోట్లతో డిగ్రీ కళాశాల భవనం, 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం కొనసాగుతుందని చెప్పారు. లంబడిపల్లి పాఠశాలలో 8.50 లక్షలతో ప్రహరీగోడ, 20 లక్షలతో పంచాయతీ భవన శంకుస్థాపన చేశారు. చెన్నూరు నియోజకవర్గంలో 50 కోట్లతో సి.సి. రోడ్లు, మురుగు నీటి వ్యవస్థ, పంచాయతీ కార్యాలయాలు, ఉపాధి హామీ పథక పనులు జరుగుతున్నాయని వివరించారు. గ్రామాల్లో సోలార్ హైమాస్ట్ లైట్లు, మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు అందజేస్తున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు అర్హులందరికీ అందించేందుకు చర్యలు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ సాయం 10 లక్షలకు పెంపు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా కింద ముందస్తు పెట్టుబడులు జమ చేస్తున్నామని తెలిపారు. జైపూర్ మండలంలో 3 లక్షలతో కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్, భీమారం మండలంలో 12 లక్షలతో అంగన్వాడీ భవన పనులకు శంకుస్థాపన చేసి, వనమహోత్సవంలో మొక్కలు నాటారు.

## అథ్లెటిక్స్‌లో ఎస్ఆర్ఆర్ విద్యార్థుల ప్రతిభ



**శెనార్తి మీడియా, మంచిర్యాల :**

మంచిర్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీల్లో ఎస్ఆర్ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. అండర్–20 బాలుర విభాగం జావెలిన్ త్రోలో ముత్తినేని వివేక్ ప్రథమ స్థానంలో నిలిచాడు. అండర్–18 బాలికల విభాగం షాట్‌పుట్‌లో కుర్రు శ్రీవాణి ద్వితీయ స్థానాన్ని సాధించింది. విద్యార్థుల విజయంపై కళాశాల కరస్పాండెంటు పెట్టం మల్లేష్ శుక్రవారం సంతోషం వ్యక్తం చేశారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం అభినందించింది.

## ఘనంగా ప్రపంచ జానపద కళల దినోత్సవం



**శెనార్తి మీడియా, గోదావరిఖని:**

ప్రపంచ జానపద కళల దినోత్సవ వేడుకలను గోదావరిఖని కళా సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సింగరేణి ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం స్ఫూర్తి భవన్‌లో జరిగిన ఈ వేడుకల సందర్భంగా కోలాటం, డప్పు, లంబాడి వంటి జానపద కళారూపాలకు చెందిన అల్లాడి లలిత, గోశిక పద్మ, లలితా నాయక్, బడికెల సుమలత, ఆసాల కొమురయ్య, చిలుముల వెంకటస్వామి, దూడపాక సతీష్, మాతంగి సదానందం లాంటి ఎనిమిది మంది కళాకారులను సన్మానించారు. అనంతరం సమాఖ్య అధ్యక్షులు కనకం రమణయ్య మాట్లాడుతూ 1926 ఆగస్టు 22న అమెరికాలో హెరాల్డ్ లూయిస్ ప్రపంచ జానపద కళల దినోత్సవంగా ప్రకటించారని తెలిపారు. జానపద కళల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా పలువురు కళాకారులు జానపద గేయాలను ఆలపించి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో సమాఖ్య ప్రతినిధులు రేణిగుంట్ల రాజమౌళి, పానుగంటి అంజలి, నాగుల శ్రీనివాస్, కారుపాకల మాధవి, అట్ల జగ్గయ్య, ఎల్. వెంకటేశ్వరరావు, డి. రాజేశ్వరరావు, బీరుక లక్ష్మణ్, కనుమల్ల సుజాత, కుమ్మరి లక్ష్మి, దేవి రాజేశ్వరి, సంపత్ పాల్గొన్నారు.

# పంట మార్పు లాభదాయకం




**మండల వ్యవసాయ అధికారి సంతోష్**

**శెనార్తి మీడియా, బెజ్జంకి:**

పంట మార్పిడి చేయడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి సంతోష్ రైతులకు సూచించారు. మండలంలోని బేగంపేట్ గ్రామంలో రైతు బెజ్జంకి దుర్గయ్య పెసర పంట క్షేత్రాన్ని ఆయన సందర్శించారు. జూన్ 2న వ్యవసాయ యూనివర్సిటీ పరిశోధన కేంద్రం తోర్నాల ద్వారా ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం పథకం కింద మధిర ఎంజిజీ 385 రకం పెసర విత్తనం అందించామని తెలిపారు. ప్రస్తుతం ఆ పంట కాయదశకు చేరిందని వివరించారు. రైతులు పప్పు దినుసు పంటల వైపు మొగ్గుచూపాలని, పంట మార్పిడి వల్ల అధిక దిగుబడులు మాత్రమే కాకుండా పెట్టుబడి కూడా తగ్గుతుందని సంతోష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ భరత్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

# పర్యావరణహిత సంచులు పంపిణీకి సిద్ధం






- **రేషన్ లబ్ధిదారులకు అభయహస్తం కింద అందజేత**

**శెనార్తి మీడియా, మంచిర్యాల :**

రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ నెల రేషన్ పంపిణీతో పాటు లబ్ధిదారులకు పర్యావరణహిత సంచులను అందజేయడానికి ఏర్పాట్లు చేసింది. దీనికి అనుగుణంగా మంచిర్యాల జిల్లాలోని ఏడు ఎంఎల్ఎస్ పాయింట్లకు సంచులు చేరాయి. మంచిర్యాల పాయింట్‌కు 81,842 సంచులు, లక్షెట్టిపేటకు 47,165, బెల్లంపల్లికి 35,674, తాండూరుకు 18,065, చెన్నూరుకు 23,364, కోటపల్లికి 12,996 సంచులు చేరాయి. ఇప్పటి వరకు మొత్తం 2,19,996 సంచులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. వీటిని నెలాఖరులోగా జిల్లాలోని 423 రేషన్ దుకాణాలకు పంపిణీ చేయనున్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో ప్రభుత్వ సంక్షేమ ముద్రను ప్రతిబింబించేలా సంచులపై అభయహస్తం గుర్తు, మధ్యలో ఇందిరమ్మ చిత్రాన్ని ముద్రించారు. పై భాగంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పౌర సరఫరాల మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి ఫొటోలు ముద్రించారు. జిల్లాలో కొత్తగా దరఖాస్తు చేసుకున్నవారితో కలిపి సుమారు 2,44,598 రేషన్ కార్డు దారులకు ఈ సంచులు బియ్యంతో పాటు అందజేయనున్నారు.

## మత్స్యకారులకు చేప పిల్లల పంపిణీలో ప్రభుత్వం విఫలం

**తెలంగాణ ముదిరాజ్ హక్కుల పోరాట సమితి రావుల రాజు ముదిరాజ్**

**శెనార్తి మీడియా, బెజ్జంకి:**



మత్స్యకారులకు ఉచిత చేప పిల్లల పంపిణీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలంగాణ ముదిరాజ్ హక్కుల పోరాట సమితి రావుల రాజు ముదిరాజ్ విమర్శించారు. బెజ్జంకి మండలం బేగంపేట గ్రామం చెరువు వద్ద కొరివి తిరుపతి ముదిరాజ్, ముదిరాజ్ సోదరులతో కలిసి ఆయన మాట్లాడుతూ, 2016లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన పథకం ప్రకారం రాష్ట్రంలోని ప్రతి చెరువుకు వంద శాతం చేప పిల్లలు పంపిణీ చేయబడ్డాయని గుర్తు చేశారు. ఆ పథకం మత్స్యకారులకు ఆర్థిక భరోసాగా, ఉపాధి అవకాశాలుగా నిలిచిందని తెలిపారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆగస్టు నెల ముగియబోతున్నా ఇప్పటి వరకు చేప పిల్లల పంపిణీ జరగకపోవడం మత్స్యకారులకు తీవ్ర నష్టమని రాజు ముదిరాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత సంవత్సరం కూడా కొంతమంది కాంట్రాక్టర్లు సొసైటీ అధ్యక్షులకు తెలియజేయకుండా చేప పిల్లల పంపిణీ జరిపారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం సొసైటీల ద్వారా చేప పిల్లల పంపిణీ ప్రారంభించకపోతే రాష్ట్రవ్యాప్తంగా మత్స్యకారులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రావుల కనకయ్య, బేగంపేట ముదిరాజ్ సంఘం నాయకులు కొరివి కొమురయ్య ముదిరాజ్, రాజేందర్ ముదిరాజ్, రమేష్ ముదిరాజ్, దేవబోయిన సంతోష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలకు సిద్ధం

- **సీపీఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్**
- **సీపీఐ రాష్ట్ర మహాసభల్లో బెజ్జంకి నేతలు**

**శెనార్తి మీడియా, బెజ్జంకి:**



మేడ్చల్ జిల్లా గాజులరామావరంలో జరుగుతున్న సీపీఐ తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభల్లో బెజ్జంకి మండలం నుండి పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ మహాసభలకు మండల కార్యదర్శి బోనగిరి రూపేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు పోతిరెడ్డి వెంకటరెడ్డి, సంగెం మధు, శ్రీశైలం హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎదుర్కొనేందుకు సీపీఐ ఉద్యమ కార్యాచరణ సిద్ధం చేసుకుంటుందని వారు తెలిపారు.

# ఉపాధి హామీ పనుల జాతర ప్రారంభం





**శెనార్తి మీడియా, గన్నేరువరం:**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల జాతరలో భాగంగా గునుకులకొండాపూర్ గ్రామంలో పశువుల పాక నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. గ్రామ ప్రత్యేక అధికారి వీరబ్రహ్మయ్యతో కలిసి స్థానిక కాంగ్రెస్ పార్టీ గ్రామాధ్యక్షుడు తాళ్లపెల్లి రవికుమార్ గౌడ్, బెజ్జంకి మార్కెట్ కమిటీ డైరెక్టర్ న్యాలపట్ల కనుకయ్య పశువుల పాక పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి.రాజేష్, క్షేత్ర సహాయకులు హనుమన్ల యాదగిరి, ముల్కల అంజయ్య, బామండ్ల పెద్దలు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

**శంకరపట్నంలో**

శంకరపట్నం మండల పరిధిలోని ప్రతి గ్రామ పంచాయతీలో 'పనుల జాతర' కార్యక్రమం శుక్రవారం ఘనంగా ప్రారంభమైందని ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ తెలిపారు. మండల వ్యాప్తం గా సుమారు రూ.30 లక్షల విలువైన పనులకు భూమిపూజలు, ప్రారంభోత్సవాలు చేశారు. మండల ప్రత్యేక అధికారి భూక్య నాయక్ ముఖ్య అతిథిగా, ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్‌తో కలిసి మూడు గ్రామ పంచాయతీల్లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో శుక్రవారం సభలు

**శెనార్తి మీడియా, శంకరపట్నం:**



శంకరపట్నం మండలం తాడికల్–2 అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ ఆధ్వర్యంలో, మెట్టుపెల్లి గ్రామం లో ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన సభలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో వైద్యులు శ్రావణ్ కుమార్, శ్రావణి మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఆరోగ్య మహిళా సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అలాగే క్యాన్సర్‌పై కూడా అవగాహన కల్పించారు. సూపర్వైజర్ అరుణ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు పోషక ఆహారంపై అవగాహన కల్పించారు. అదేవిధంగా పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ అనిల్, సరోజినీ దేవి, ఐకెపి క్లస్టర్ కోఆర్డినేటర్ లక్ష్మీనారాయణ, సెక్రటరీ సరిత, ఏఎన్ఎం, అంగన్వాడి టీచర్, ఆశా వర్కర్లు, వీవోఏ, గర్భిణీలు, బాలింతలు, మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.



## ప్రశాంత వాతావరణంలో నవరాత్రులు జరుపుకోవాలి

- **బెజ్జంకి ఏఎస్సై శంకర్‌రావు**

**శెనార్తి మీడియా, బెజ్జంకి:**

వినాయక నవరాత్రులు ప్రశాంతంగా, శాంతియుతంగా జరగాలని ఏఎస్సై శంకర్‌రావు కోరారు. మండల పోలీస్‌స్టేషన్ పరిధిలో వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు, కార్యవర్గ సభ్యులతో సమావేశమై ఆయన సూచనలు చేశారు. మండపాల ఏర్పాటు కోసం తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని సూచించారు. ఇందుకోసం https://policeportal.tspolice.gov.in/index.htm వెబ్‌సైట్ ద్వారా అప్లై చేయాలని చెప్పారు. రెండు బాక్స్ టైప్ లౌడ్‌స్పీకర్లు మాత్రమే వాడాలని, రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు వాటిని ఉపయోగించరాదని స్పష్టం చేశారు. కరెంట్ కనెక్షన్ కోసం డీడీ తీసుకుని విద్యుత్ అధికారుల అనుమతి ఉండాలని, ఫైర్‌సేఫ్టీ నిబంధనలు పాటించాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, వర్షాన్ని దృష్టిలో ఉంచుకుని మండపాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించాలని కోరుతూ, ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే వెంటనే డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రతి మండపం వద్ద ఒక నిర్వాహకుడు తప్పనిసరిగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఉత్సవాల సందర్భంగా పోలీసు పెట్రోలింగ్ ముమ్మరం చేయనున్నట్లు ఏఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ సుధాకర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ లో నియామకాలు





**శెనార్తి మీడియా, దేవరుప్పుల:**

దేవరుప్పుల మండలం చిన్నమడూర్ గ్రామానికి చెందిన మొగుళ్ళ హరీష్ గౌడ్ యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా, కామారెడ్డి గూడెం గ్రామా ని కి చెందిన చింత నిఖిల్ యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడిగా నియమితుల య్యారు. ఈ విషయాన్ని కూడా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకన్న యాదవ్ ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తమ నియామానికి సహకరించిన పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు, కార్యకర్తలందరినీ కలుపుకొని పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని వారు తెలిపారు.

## ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు



**శెనార్తి మీడియా, శంకరపట్నం:**

పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను శంకరపట్నం మండలం కేశవపట్నం అంగన్వాడీ కేంద్రంలో అభిమానులు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా అభిమానులు కేక్ కట్ చేసి, పిల్లలకు బుక్కులు, పెన్నులు, పండ్లు పంపిణీ చేశారు. జన్మదిన వేడుకల్లో ఓడ్నాల కోటేశ్వర్, మర్యాల మహేందర్, నగునూరి రాజమల్లయ్య గుప్తా, సావల సదానందం తదితరులు పాల్గొన్నారు.